




మంత్రి సురేష్‌తో కమిషనర్ భేటి



మంత్రికి బొకే అందజేసుత్న్న కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పర్యటనకు వచ్చిన రాష్ట్ర మున్సిపల్ , పట్టణాభివద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మర్యాద పూర్వకంగా కమిషనర్ వికాస్ మర్మత్‌ను కలిశారు. గురువారం స్థానిక ఆర్ అండ్‌బి అతిధి గృహంలో మంత్రిని కలిసిన కమిషనర్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఆహ్వానం పలికారు.

కావలి సైకిల్ సవారీ చేసేదెవరు..!

తెలుగుదేశానికి ఎంతో ప్రాధాన్యత ఉన్న కావలి నియోజకవర్గంలో ఒకప్పుడు అభ్యర్థుల కోసం వేట సాగించారు. ఇప్పుడు అభ్యర్థులు ఎక్కువై అధిష్టానం తలలు పట్టుకుటుంది. టిడిపి విజయం సాధించే నియోజకవర్గంలో కావలి ఒకటిగా ఆ పార్టీ భావిస్తోంది. టిడిపి ఇన్‌ఛార్జ్‌గా ఎం.సుబ్బానాయుడు నాలుగేళ్లు తన శక్తిమేర పార్టీని నడిపించారు. ఇప్పుడు వైసిపి నుంచి కావ్య కృష్ణారెడ్డి, బిజెపి నుంచి పసుపులేటి సుధాకర్ టిడిపి కండువా కప్పుకున్నారు. అభ్యర్థి తానంటే తానంటూ హల్‌చల్ చేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసిన సుబ్బానాయుడా, ఎంఎల్‌ఎ సీటు ఆశించిన నేతలా ఎవరు కావలి సైకిల్‌పై సవారీ చేస్తారోననే ఆసక్తి నెలకొంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎవరు చెబితే వారే పార్టీ అభ్యర్థిగా ఉంటారని రాజకీయ పరిశీలకు అంటున్నారు..

- **అప్పుడు కొరత..ఇప్పుడు తలనొప్పులు**
- **ఒకరు పార్టీని నమ్ముకున్నారు**
- **ఇద్దరు పదవులు ఆశిస్తున్నారు**
- **బీద అశీస్సులే కీలకం**

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేదు. 2024 ఎన్నికలకు టిడిపి, వైసిపి, జనసేనతోపాటు రాజకీయపార్టీలు సిద్ధమవుతున్నాయి. టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర, చంద్రబాబునాయుడు సాగునీటి విధ్వంసయాత్రలు విజయవంతం కావడంతో పార్టీ మంచి జోష్‌పై ఉంది. ఇప్పటికే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కావలి, ఉదయగిరి, వెంకటగిరి నియోజకవర్గాల మినహా అందరు అభ్యర్థులు ఫైనల్ అయినట్లు సమాచారం. కావలి నియోజకవర్గంలో వైసిపిలో నెలకొన్న అంతర్గత విబేధాలు, అవినీతి, అక్రమాలుతో ఆపార్టీ ఓటమి చెందుతుందని ఆపార్టీ నేతలే అంటున్నారు. ఈ క్రమంలో టిడిపి బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాల్సి ఉంటుంది. టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే కావలి జనసేనకు ఇస్తారనే ప్రచారం సాగుతోంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సొంత నియోజకవర్గం, ఆయన మాటే చెల్లుబాటు అవుతుందని ఆపార్టీ నేతలంటున్నారు. గెలిచే అభ్యర్థులు, ఆర్థిక, అంగ బలం అంతా చూసుకొని హామీ ఇస్తారని తెలుస్తోంది. ఇక్కడున్న బీద మస్తాన్‌రావు వైసిపిలోకి వెళ్లడంతో అప్పటి నుంచి ఎం. సుబ్బానాయుడు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు తీసుకున్నారు. వైసిపి, ఎంఎల్‌ఎ అవినీతిపై పోరాటం చేశారు. ఒక దశలో కావలిలో సుబ్బానాయుడే అభ్యర్థిగా ఉంటారని ప్రచారం సాగింది. ఇప్పుడు ఒక్కసారిగా కావలి టిడిపి రాజకీయం మారిపోయింది. టిడిపి పోటీ చేస్తుందా ? జనసేనకు కేటాయిస్తుందా.? అభ్యర్థి ఎవరు అనే అంశం కీలకంగా మారింది..

సైకిల్ సవారీ ఎవరిది..!

కావలి నియోజవర్గ టిడిపిలో అసక్తి పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగేళ్లు పార్టీ జెండా మోసిన



చంద్రబాబునాయుడుని కలిసిన కావ్య కృష్ణారెడ్డి

మాలేపాటి సుబ్బానాయుడుతోపాటు కొత్తగా ఇద్దరు అభ్యర్థులు రంగంలో దిగారు. జలదంకి మాజీ ఎంపిపి కావ్య కృష్ణారెడ్డి వైసిపిలో నుంచి టిడిపిలో చేరారు. ఇటీవల జరిగిన పార్టీ మహాసభలో కోటి ఫండ్ ఇచ్చారు. పార్టీ ఫండ్‌తోపాటు, భారీగా ఖర్చుచేసుకుంటానని చెప్పారని ప్రచారం సాగుతోంది. నారా లోకేష్ పాదయాత్ర కావలిలో దగ్గరుండి నడిపించారు. చంద్రబాబు సభలోనూ ప్రత్యక్షమవుతున్నారు. కృష్ణారెడ్డి అభ్యర్థిగా ఉంటారని చెబుతోన్న సమయంలో బిజెపి నుంచి పసుపులేటి సుధాకర్ టిడిపిలో చేరారు. చంద్రబాబునాయుడు ఏం చెప్పారో తెలీదు కాని, నియోజకవర్గంలో గ్రామాల్లో తిరుగుతున్నారు. బారీగా ప్లెక్సీలు, ప్రచారం చేస్తున్నారు. తనకు బాబు హామీ ఇచ్చారని



చంద్రబాబుతో పార్టీ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు

తానే అభ్యర్థినని చెబుతున్నారు. ఇక్కడ నుంచి ముగ్గరు అభ్యర్థులు తానంటే తానంటూ చెబుతున్నారు. ఒకప్పుడు అభ్యర్థి దొరకని పరిస్థితుల్లో ఈ నియోజకర్గంలో పోటీ నెలకొంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఎవరి పేరు చెబితే వారు అభ్యర్థిగా ఉంటారని తెలుస్తోంది. కొన్నిసార్లు ఆయన సతీమణి బీద జ్యోతి పేరు ప్రముఖంగా



చంద్రబాబునాయుడును కలిసిన పసుపులేటి సుధాకర్

వినిపిస్తుంది. సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకొని సీట్ల సర్దుబాటు ఉంటుందని చెబుతున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏమైనా జరగొచ్చు. మళ్లీ కొత్త కొత్త పేర్లు తెరపైకి వస్తుంది. జనసేనకు కేటాయిస్తే మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గిలాక నరేంద్ర యాదవ్ పేర్లు ఉంటాయని అంటున్నారు. గెలుపే లక్ష్యంగా సాగుతోన్న 2024 ఎన్నికల్లో అన్ని విషయాలను పరిగణంలోకి తీసుకొని అభ్యర్థిని ప్రకటిస్తారని టిడిపి నేతలంటున్నారు. టికెట్ కోసం పోటీ పడుతున్న నేతలు నేనంటే, నేను అంటూ జోస్యం చెబుతున్నారు. ఒకప్పుడు అంత కీలకంగా కనిపించని కావలి, ఇప్పుడు కీలకంగా మారింది. ఏం జరుగుతుందో చూడాలి.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

24న 'చలో విజయవాడ'

ప్రజాశక్తి-నెల్లూరు :గత ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు చేసిన హామీ మేరకు వారిని ఫర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు) జిల్లా కార్యదర్శి కె.పెంచలనరసయ్య మాట్లాడారు. మునిసిపల్ కార్మికులను ఫర్మినెంట్ చేయాలని, సిఎం ఇచ్చిన వాగ్ధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 24న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ ఫర్మినెంట్ చేస్తానని వాగ్ధానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా కార్మికులందరిని మోసం చేశారన్నారు. కరోనాకాలంలో వారియర్స్‌గా పని చేసిన మున్సిపల్ కార్మికులను తక్షణమే ఫర్మి నెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను ఫర్మినెంట్ చేయకపోగా అసత్య ప్రచారాలతో, అవాస్తవ ప్రకటనలతో కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం దిగిరాని పక్షంలో నిరవధిక సమ్మెకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు సిఐటియు నగర రూరల్ కార్యదర్శి జి. నాగేశ్వరరావు,కిన్నెర కుమార్, నాయకులు పి. సూర్యనారాయణ, బీపీ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం అశోక్,ఆర్ ఎం సునీల్, సుజాతమ్మ, వజ్రమ్మ,కామాక్షమ్మ కొం డమ్మ, భాగ్యమ్మ,షబ్బీర్, కృష్ణ, సుబ్బు,శ్రీనివాసులు ఉన్నారు.



గాంధీ బొమ్మ సెంటర్‌లో మానవహారం చేపట్టిన దృశ్యం

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యకు పేదరికం అడ్డుకాకూడదని, విద్య ద్వారా వెనుకబాటుతనాన్ని రూపుమాపవచ్చుని భావించి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.గురువారం నగరంలోని నవాబుపేట బివిఎస్ బాలికల మున్సిపల్ హైస్కూల్లో రూ.2.09 కోట్లతో నిర్మించిన షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, బాస్కెట్‌బాల్, కోర్టు, కాంపౌండ్ వాల్‌ను నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. నగరంలో పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, కాలువలు, పైపులైన్ల అభివద్ధి పనులకు రూ. 6.27 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. నగర అభివద్ధికి ఎంఎల్‌ఎ అనిల్ కుమార్ ఎంతో కషి చేస్తున్నారన్నారు. ప్రణాళికాబద్ధంగా నగరంలో అభివద్ధి పనులపై శ్రద్ధ పెట్టారన్నారు.



ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

బివిఎస్ పాఠశాల రూపు రేఖలు మారాయి..

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా బివిఎస్ పాఠశాలలో షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, బాస్కెట్బాల్ కోర్టును 2.09 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేవామని నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ పేర్కొన్నారు. త్వరలోనే ఆర్ ఎస్ ఆర్ హైస్కూల్లో కూడా ఫుట్బాల్ కోర్ట్ ను ఏర్పాటు చేసేందుకు కషి చేస్తున్నట్లు చెప్పారు. కమిషనర్ వికాస్, ఆప్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు, డిఇఒ గంగాభవాని, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి ఉన్నారు.

అర్హులందరికీ టిడ్కో గృహాలు

దసరా నాటికి అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేసేందుకు ప్రణాళికలు పూర్తి రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఎపిజె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన టిడ్కో గహాల సమావేశంలో మంత్రి పాల్గొని అధికారులతో సమీక్షించారు.నెల్లూరు నగర నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, డిప్యూటీ మేయర్ ఖాలీల్ అహ్మద్, కమిషనర్ వికాస్ మర్మత్ ఉన్నారు.

విత్తనాల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి దళిత రైతులకు విత్తనాలను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసినట్లు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ తెలిపారు. కందుకూరు వ్యవసాయ మార్కెట్ కార్యాల యం ఆవరణలో గురువారం దళిత రైతులకు రూ. 10 వేల విలువచేసే విత్తనాల కిట్లను అందజేశారు. ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు. ప్రకతి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



టిడిపి హయాంలోనే అభివృద్ధి

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా , ప్రజా సంక్షేమ పాలన కావాలన్నా టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరముంద కందుకూరు పట్టణ తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ పేర్కొన్నారు. టిడిపి చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కందుకూరు నియోజకవర్గంలో టిడిపి ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచన మేరకు నిర్విరామంగా కొనసాగుతోంది. అందులో భాగంగా గుడ్లూరు మండలం మోచర్లలో మహాశక్తి చైతన్య రథయాత్ర గురువారం నిర్వహించారు. రాజ మహేంద్రవరంలో జరిగిన మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో, మహాశక్తి కరపత్రాలను మహిళలకు అందచేసి వివరించారు. రమణమ్మ , కందుకూరు నియోజకవర్గం అంగనవాడి , డ్వాక్రా గ్రూపుల అధ్యక్షురాలు సింగమనేని పద్మ , ముప్పారాజు హారిక , రావి సరిత, ఎండ్లూరి ఎస్తేరమ్మ ఉన్నారు.



అధ్యాపకులకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు తిక్క వరకు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా కళాశాలనకు వచ్చిన ,కళాశాల నుంచి వెళ్లిన వారికి ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తొట్టెంపూడి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బదిలీపై వెళ్లిన అధ్యాపకులు సిహెచ్ రవిబాబు, చల్ల శ్రీనివాసులు ,నారాయణ మ్మలను సన్మానిం చారు. కళాశాలలో వారి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బదిలీపై మన కళాశాలకు వచ్చిన ఉర్దూ, ఫిజిక్స్ ,తెలుగు, అర్ధశాస్త్రం అధ్యాపకులు మాధవ రావు, రమేష్ లను కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు పరిచయం చేశారు. అధ్యాప కులు మస్తాన్వలి ,వెంకటేశ్వరరావు ,బాబురావు, శిరీష ,ఉష ఉన్నారు.



21న బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీ మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ బైక్ ర్యాలీ, 24వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం ఉందన్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న శానిటరీ, ఇంజనీరింగ్ సెక్షన్ లోని కార్మికులను పర్మినెంట్ చేయాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిబ్బంది కార్మికుల సంఖ్యను పెంచాలని, అనారోగ్యంతో ఉన్న కార్మికులు వారి బదులు వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని డిమాండ్‌తో 24వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు. జయప్రదం చేయాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు శేషమ్మ ,ఎద్దు కొండమ్మ, జి రమణమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎ గౌస్

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు :గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం వివిధ పథకాల కింద చేపడుతున్న అభివద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, అధికారులను ఆదేశించారు.గురువారం జడ్.పి. సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన జెడ్‌పి స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, జెడ్‌పి ఛైర్ పర్సన్‌కి, ఆయా స్థాయి సంఘాల్లో సభ్యులుగా ఉన్న జెడ్‌పిటిసిలకు తెలిపారు. జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ అశోక్ కుమార్, డ్వామా పి.డి. వెంకటరావు, హౌసింగ్ పీడీ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవర ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటసుబ్బయ్య, మత్స్యశాఖ శాఖ జెడి నాగేశ్వరావు ఉన్నారు.



సమీక్ష చేస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

విద్యుత్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ 2022 ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ స్ట్రగుల్ కమిటీ పిలుపు మేరకు 17వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని ప్రభుత్వం భగ్నం చేయడాన్ని తప్పుపడుతూ నగరంలోని విద్యుత్ భవన్ ఎదుట ఉద్యోగులు, కార్మికులు నిరసన చేపట్టారు. గురువారం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో యుఇఇయు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 2022 విద్యుత్ ఒప్పందాన్ని వెతిరేకిస్తూ ,స్ట్రగుల్ కమిటీ చేపట్టిన 17 వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని నీరు గార్చే విధంగా కార్మిక నేతలను గహ నిర్బంధం చేయటం, విజయవాడలో ధర్నాకి అనుమతి ఇవ్వక పోవడాన్ని నిరసించారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుఇఇయు రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, రాష్ట్ర నాయకులు హాజరతయ్య ,పెంచాల ప్రసాద్, జిల్లా నాయకులు హరి నారాయణ, నాగయ్య, విజయరామిరెడ్డి, మజార్, కొండయ్య , కాంట్రాక్టు కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ అధ్యక్షులు పూనమల్లి కష్ణ, నగర కార్యదర్శి ఆరిఫ్, అధ్యక్షులు సునీల్, గూడూరు అధ్యక్షులు శ్రీనివాసులు, కావలి అధ్యక్షులు నాంచారయ్య, జిల్లా నాయకులు శ్రీను, కిషోర్, వంశీ, మనోజ్,ఫయాజ్, రాజా బాబు ఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు : కలెక్టర్

నెల్లూరు : జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు ఎక్కువగా జరిగే విధం గా డాక్టర్లు శ్రద్ధ చూపాలని, ఆరోగ్య శ్రీ ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పిలుపు నిచ్చారు. కలెక్టర్ ఛాంబర్‌లో పభుత్వా సుపత్రుల్లో కాన్పులు, ఆరోగ్యశ్రీ సేవలు మెరుగు పర్చడానికి తీసుకోవలసిన చర్యల పై వైద్యాధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పేదలకు చెందిన గర్భిణులు, ప్రభుత్వ వైద్యశాలలకు డెలివరీలకు వస్తారని, వారిని తిరిగి వేరే ఆసుపత్రులకు పంపకుండా వారికి మంచి వైద్యం అందించి కాన్పులు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాల తో తల్లీ బిడ్డను సంతోషం గా ఇంటికి పంపాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి నెలవారీ చెక్ అప్ లు చేయించి కునీ డెలివరీ కి ప్రభుత్వ వైద్య శా లకు వచ్చే విదంగా ప్రోత్స హించాలన్నారు., ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా నరేంద్ర ఉన్నారు.

భూముల రీ సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి -రాపూరు :కంబాలపల్లిలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ కుర్మానాథ్ పరిశీలిం చారు. అనంతరం రాపూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రతిరోజు నిర్ధేశించి లక్ష్యం మేరకు రీ సర్వే ప నులు చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కుర్మానాథ్ మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తామన్నారు. ఏ విధమైన లాప్సిస్ కనిపించిన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. రీ సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రీ సర్వే వల్ల రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉంటారన్నారు.



పొదలకూరు : జిల్లాలో ప్రస్తుతం 212 గ్రామాల్లో రీ సర్వే సక్రమంగా జరుగు తుందని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పేర్కొన్నారు. పొదల కూరు తహశీల్దార్ కార్యాలయం లోగురువారం అయన రీ సర్వే పై తహ శీల్దార్, రెవెన్యూ సిబ్బందితో సమీక్షిం చారు. తహశీల్దార్ వీర వసంతరావు, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు , ఆర్ఐ రవి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం :జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివద్ధి, సంక్షేమంలో ముందుకు దూసుకెళ్తోందని వ్యసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని చెముడుగుంట వద్ద ఉన్న శ్రిడ్స్ కళ్యాణ మండపంలో గురువారం నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మంత్రి అభివద్ధి, సంక్షేమం గణాంకాలతో ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించి వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి నేడు జగన్మోహన్ రెడ్డి పరిపాలన వరకు జరిగిన అభివద్ధి సంక్షేమాన్ని వివరించారు. రాజశేఖర్ రెడ్డి హఠాన్మరణం తర్వాత 2009 నుంచి 2019 వరకు పదేళ్లపాటు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. అనంతరం కొత్త రాష్ట్రానికి అనుభవజ్ఞుడని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రినిచేస్తే రాష్ట్రాన్నే అంధకారంలోకి నెట్టేశారన్నారు. అధికార ప్రతినిధి మందల వెంకట శేషయ్య సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసలు ఉన్నారు.




మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ధరల స్థిరీకరణపై చర్చ

ప్రజాశక్తి-కందుకూరు :రైతులకు వ్యవసాయం గిట్టుబాటుగా ఉండాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. గురువారం కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ధరల స్థిరీకరణపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉండాలని ఉద్ధేశ్యంతో అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ లో పనిచేస్తున్న సిబ్బందికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ పాల్గొన్నారు..

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్‌పై హర్షం

ప్రజాశక్తి -నెల్లూరు :కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ దస్త్రంపై సిఎం సంతకం చేయడం హర్షణీయమని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఆధ్వర్యంలో గురువారం థాంక్యూ సిఎం కార్యమ్రకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. 2014 జూన్ 2 నాటికి పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగిని రెగ్యులరైజ్ చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ముదాహమని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్ట్ అధ్యాపకులతో కలిసి ఆయన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా థాంక్యూ సీఎం నినాదాలతో హోరెత్తించారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

ఇఐపిఆర్‌డి గంగానదిలో గల్లంతు

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలోని ఇఐపిఆర్‌డిగా పనిచేస్తున్న విశ్వాస నాగరాజు(61) కాశీలోని గంగానది ఘాట్‌లో బుధవారం సాయంత్రం గల్లంతయ్యారు. ఆయన ఆచూకీ కోసం ఎన్‌డి ఆర్‌ఎఫ్ బందాలు విస్తతంగా గాలిస్తున్నప్పటికీ గురువారం సాయంత్రం దాకా కూడా ఆచూకీ లభ్యం కాలేదు. నాగరాజుకు ఇద్దరు కుమారులు రెండవ కుమారుడికి అలహాబాద్ ఐఐటీలో సీటు రావడంతో కళాశాలలో చేర్పించేందుకు భార్య మోహినితో కలిసి కుమారుడ్ని వెంటబెట్టుకొని అలహాబాద్ వెళ్లారు. అక్కడ ఐఐటి కళాశాలలో బుధవారం ఉదయం కుమారుడ్ని జాయిన్ చేసి మధ్యాహ్నం భార్య కుమారుడితో కలిసి దగ్గరలోని కాశీకి వెళ్లారు. కాశీలోని గంగానది ఘాట్‌లను వీక్షించేందుకు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పడవలో భార్య కుమారుడితో నాగరాజు బయలుదేరారు. బయలుదేరిన కాసేపటికి అక్కడ అందాలను వీక్షిస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి నాగరాజు గంగానదిలో పడిపోయారు. పడిపోయిన వెంటనే కుటుంబ సభ్యులతో పాటు పడవలోని వారంతా పెద్ద ఎత్తున కేకలు వేసినప్పటికీ గంగానది ఉధతంగా ప్రవహిస్తుండడంతో కాపాడేందుకు వీలు కాలేదు. వెంటనే అక్కడ అధికారులకు సమాచారం అందించగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బందం రంగంలోకి దిగి వెతకడం ఆరంభించారు. అన్ని శాఖల అధికారులతో పాటు ఆయనతో అత్యంత అనుబంధం ఉన్న పంచాయతీ కార్యదర్శి కన్నీరు పెడుతున్నారు. ఎంపీడీఓ పి సుబ్రహ్మణ్యం, ఎంఇఒ జి వసంతకుమారి, ఏఓ లక్ష్మి, ఎపిఎం రుక్మిణీ, పంచాయతీ కార్యదర్శులు మధు తెలిపారు.



రైతులతో ఆర్‌డిఒ సమావేశం

ప్రజాశక్తి-దగదర్తి: దగదర్తి నుంచి చెన్నూరు మీదుగా బుచ్చికి వెళ్లే రోడ్డు విస్తీర్ణం భాగంగా భూమి సేకరణ భూమి కోల్పోయిన రైతులతో కావలి ఆర్‌డిఒ శీను నాయక్ ప్రజ అభిప్రాయం సేకరణను చేపట్టారు. దీనిపై రైతులు మాట్లాడుతూ కోల్పోయిన భూమికి రేటు ఎంత ప్రకటిస్తారు తెలపాలని అడిగారు. దీనిపై స్పందించిన ఆర్‌డిఒ భూమి సేకరించిన తర్వాత రిజిస్టర్ ఆఫీస్ కి నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు. పంపిన నివేదిక పైన రిజిస్టర్ రేటు నిర్ణయిస్తారని ఆ రేటు ప్రకారమే భూమి కోల్పోయిన రైతులకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ దగదర్తి-చెన్నూరు గ్రామాలకు సంబంధించి మొత్తం 2.77 సెంట్లు భూమిని సేకరిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ చెంచయ్య, రైతులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా 'రామిశెట్టి'

ప్రజాశక్తి-సీతారామపురం: మారం రెడ్డి పల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా రామిశెట్టి తిరుపతయ్య గురువారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్లుగా గుండ్ల పల్లి తిరుపాలు, తలుపాని రమణయ్యలు బాధ్యతలు చేపట్టారు. వీరికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పి కోఆప్షన్ నెంబర్ తాజుద్దీన్, వైసీపీ మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ చింతలబోయిన దుర్గయ్య యాదవ్, సొసైటీ సిఇఓ శ్రీనివాసులు, నాయకులు రామ్మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, బక్కా చిన్న కొండయ్య పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి-జలదంకి: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యం అవుతుందని మహాశక్తి మహిళలు మహిళ సోదరీమణులకు తెలియజేశారు. గురువారం మండలంలోని బోయల పాడు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ శ్రేయసే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి పథకాలను రూపొందించిందన్నారు. కార్యక్రమంలో మహాశక్తి సభ్యులు నూతలపాటి జయలక్ష్మి, కట్ట పద్మావతి, పల్లా రాజేశ్వరి, పచ్చ మనీషా చౌదరి, మొక్క సుజాత, మేదరమెట్ల ప్రశాంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజయం మనదే

ప్రజాశక్తి-జలదంకి: పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి, ప్రజలు మన వెంటే ఉన్నారు, ఎల్ ఆర్ అగ్రహారంలో సర్పంచ్‌గా మంగళ తిరుమల విజయం సాధిస్తారని మండలం టిడిపి నేతలతో టిడిపి ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వికాస్ హరికష్ణ అన్నారు. గురువారం ఎల్‌ఆర్ అగ్రహారంలోని టిడిపి నేతలతో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పులిగుంట మధుమోహన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, పచ్చ పెంచల నాయుడు, కంచర్ల వినోద్ నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, మేదరమెట్ల శేషారెడ్డి, గుర్రం ప్రవీణ్, కొర్రపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సిఐ గిరిబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి: ఉదయగిరి సిఐ గిరిబాబు కు శకునాలపల్లి మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి ఘన సన్మానం చేశారు. గురువారం స్థానిక సిఐ కార్యాలయంలో సిఐకు ఘన సన్మానం చేసి ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపడంతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఉదయగిరి సిఐగా ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషదాయక మన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న నాయకులు

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి: విద్యార్థుల ఆకాంక్ష మళ్లీ ముఖ్యమంత్రి జగన్ మామయ్య కావాలని ఆకాంక్షిస్తున్నట్లు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తిరుమలాపురం సున్న వారి చింతల గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను ఏర్పాటు చేసి అందిస్తున్న మెనూ పాఠ్యాంశాలను వారితో కాసేపు ముచ్చటించారు. గతం కన్నా ఇప్పుడు పాఠశాల ఆకర్షణీయంగా రుచికర భోజనం అందుతుందని మరల ముఖ్యమంత్రి జగన్ మామయ్య కావాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఎపిఎం ఖాజా రహంతుల్లా, ఎంపీటీసీ అంబటి భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి తిరుపతి, సర్పంచులు కొల్లుబోయిన కష్ణ, కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బాలిబోయిన వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



ఆక్రమణలను అరికట్టండి

ప్రజాశక్తి-కావలి: 18వ వార్డు లోని రోడ్డు మార్జిన్ లను ఆక్రమిస్తున్న వారి నుండి ఆక్రమణలను తొలగించి మార్జిన్ లలో మొక్కలు నాటించి, పర్యావరణాన్ని కాపాడాలని జి.వరలక్ష్మి ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కోరారు. గురువారం ఎంఎల్‌ఏ రామిరెడ్డి "గడప, గడపకు వైసీపీ ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విజయలక్ష్మి గహాన్ని సందర్శించారు. మీకేమైనా సమస్యలు న్నాయాఅని అడిగిన ఎం.ఎల్.ఏ.తో ఆమె తన ఇంటి సమస్యలు కాకుండా, తమ వీధిలోని సమస్యలను అయన దష్టికి తెచ్చారు. తమ బ్రాహ్మణ వీధిలోని కోటంరాజు వేదవతి అనే 72సం. వయసు కలిగినబ్రాహ్మణ వితంతువుకు 2సంవత్సరాల క్రితం పెన్షన్ తొలగించరని, ఆకలితో అలమటిస్తున్న ఆమెకు పెన్షన్ ఇప్పించి, ఆదు కోవాలని కోరారు. అందుకు స్పందించిన ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ రోడ్డు ఆక్రమణలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ వితంతువు సమస్యకు కొంత సాంకేతిక సమస్య ఉందని, తాను సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనుపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మామిడి రామకష్ణ, గంధం ప్రసన్నాంజ నేయులు, అబ్దుల్, రహీమ్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి: వ్యవసాయ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు హెచ్చరించారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని ఏఓలు, వీఏలు వీహెచ్‌ఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం వారి అందేలా చూడాలన్నారు.కార్యక్రమంలో జేడీ కార్యాలయ టెక్నికల్ ఏడీఏ నర్సోజీరావు, ఏడీఏ చెన్నారెడ్డి, మండలాల వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మించండి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు నియోజకవర్గంలో సిపిఎం ప్రజాపోరు యాత్ర ఆరవ రోజుకు చేరుకుంది. వేగూరు, లేగుంటపాడు, ఇనమడుగు, పడుగుపాడు తదిత గ్రామాలలో సాగింది. ప్రజాపోరు యాత్ర నుద్దేశించి సిపిఎం పొరుయాత్ర నాయకులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్లు మట్టి రోడ్లుగా తయారయ్యాయన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాలు దాటిన రోడ్లపై దష్టికి సారించలేదని, రోడ్ల భవనాల , ప్రజా పనులశాఖ ఉందా, లేదా ప్రజలకు తెలియడం లేదని వాపోయారు. వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయన్నారు. ప్రజలు రోడ్లపైకి రావాలంటే భయపడు తున్నారని తెలియజేశారు. కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ విషయంపై మండల జిల్లా అధికారులకు దష్టికి తీసుకెళ్లిన పట్టిం చుకున్న దాఖలాలు లేవని



కోవూరులో

తెలియజేశారు. నియోజక వర్గ శాసనసభ్యులు నియోజక వర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో బాగా వెనుకబడ్డారన్నారు. ఎక్కడా అభివద్ధి కార్యక్రమాలు ఊసే లేదన్నారు. ఇసుక, మట్టి అమ్మకాలపై పెట్టిన శ్రద్ధ, మౌలిక సదుపాయాలకల్పనపై పెట్టి ఉంటే బాగుండేదని తెలియజేశారు. పెన్నా నుంచి కోవూరుకి నీరు అందించే పైప్ లైన్ ప్రాజెక్ట్ అటకెక్కిందన్నారు. ఈ నియోజకవర్గంలో ఏ అభివద్ధి పనులు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాబు, సురేష్, సర్దార్, శ్రీనివాసులు, రమేష్, బుజ్జయ్య, కాలేషా, హరి, విజయ్, రత్నమ్మ, విజమ్మ, సుభాషిణి, లీలమ్మ పిఎన్ఎం నాయకులు వెంకటరత్నం, కన్నయ్య పాల్గొన్నారు.

పెన్నా గట్టుకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సిపిఐ (ఎం) పోరు యాత్రలో భాగంగా కోవూరు నియోజకవర్గ అభివద్ధికి మండలంలోని పల్లిపాడు గ్రామంలో ఉన్న స్థానిక గాంధీ ఆశ్రమంలో గాంధీజీకి పోరు యాత్ర బందంనివాళులర్పించారు. నివాళు లు అర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించారు.గ్రామ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కువగా ప్రజలందరూ గతంలో పెన్నా కట్ట తెగి ఇళ్లన్ని మునిగిపోవడం వలన ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారనీ. అదేవిధంగా ఇప్పుడున్న పాలక పార్టీ నాయకులు అనేకసార్లు పెన్నా గట్టును మరమ్మతులు చేస్తామని అనేక సార్లుచెప్పినా ఫలితం శూన్య మన్నారు. ఇప్పటికే ఎటువంటి మరమ్మతు కార్యక్రమాలు జరకపోవడం సిగ్గుచేటని ప్రజలు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చేయి చేయి కలుపుదాం ప్రజల సమస్యలపై ఉద్ధిమిద్దామని పోరు యాత్ర బందం తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టీవీవీ ప్రసాద్, పోరు యాత్ర జిల్లా కన్వీనర్ గన్నవరం శేషయ్య, సిపిఎం మండల కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు రాజా, సిపిఎం నాయకులు వెన్ను వేణు, తదితరులు పాల్గొన్నారు.



ఇందుకూరుపేటలో

రైతులను ముంచి రోడ్లు నిర్మించొద్దు

ప్రజాశక్తి-పొదలకూరు

రైతులను ముంచి రోడ్లు నిర్మించొద్దని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లాలో భారత్ మాల సాగర్ మాల పేరుతో నిర్మించునున్న జాతీయ రహదారులలో భూములు కోల్పోతున్న మనుబోలు, వెంకటాచలం, పొదలకూరు, చేజర్ల మండలాల్లోని గ్రామాల రైతులను గురువారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో నిర్మించినటువంటి జాతీయ రహదారులకు రైతులకు నామమాత్రం నష్టపరిహారం చెల్లించి భూములు లాక్కోవడం బాధాకరమన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా బహిరంగ మార్కెట్ విలువకు నాలుగు గంటలు కలిపి ఇవ్వాల్సి ఉందన్నారు.దానిని నామమాత్రంగా చెల్లించి రైతులను ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు. సంవత్సరానికి రెండు పంటలు పండే సాగు భూములను రైతులు నోటికాడ నుంచి లాక్కొని సక్రంగా నష్టపరిహారం చెల్లించకుండా వాళ్ల కడుపు కొట్టడం బాధాకరమన్నారు. రైతులను, వ్యవసాయ కూలీలను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వాలకు మంచి పద్ధతి కాదని తెలిపారు. రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి దగ్గర పాస్ పుస్తకాలు తీసుకొని వారికి సంబంధం లేకుండానే వాళ్ల అకౌంట్లో నామ మాత్రం నష్టపరిహారం చెల్లించడం దుర్మార్గమని అన్నారు. రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారంగా నష్టపరిహారం ఇవ్వాలని ఎనిమిది మండలాల్లో భూములు కోల్పోతున్న రైతులందరూ ఈనెల 21వ తేదీన సోమవారం కలెక్టర్‌కు రాయబారం ఇవ్వడానికి రైతులందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులిగండ్ల శ్రీరాములు, మూలి వెంగయ్య, వ్య.కాస. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగళ పుల్లయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి పాల్గొన్నారు.



మాట్లాడుతన్న రైతు సంఘాల నాయకులు

పొదుపు నగదు స్వాహా

ప్రజాశక్తి-సంగం: మండలం మర్రిపాడు గ్రామంలో ఓ బ్యాంక్ కరస్పాండెంట్ పొదుపు నగదు స్వాహా చేసిన ఘటనపై డిఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివా రెడ్డి సంగం లో విచారణ చేపట్టారు. స్థానిక ఓ బ్యాంక్ లో పొదుపు నగదు స్వాహా పై బ్యాంక్ మేనేజర్‌ను ఆరా తీశారు.అనంతరం పొదుపు సభ్యులను కూడా విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు కరస్పాండెంట్ తప్పు చేసింది వాస్తవమే అన్నారు. స్వాహా చేసిన నగదును తిరిగి చెల్లిస్తానని బ్యాంక్ కరస్పాండెంట్ తెలిపారని చెప్పారు. ముందు పొదుపు నగదు రికవరీ చేసే పని చేపడుతున్నామని అనంతరం నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పొదుపు ఏపిఎం విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు

ప్రజాశక్తి-కావలి: జిల్లా పారా క్రీడాకారులు: – విశాఖపట్నం వేదికగా జరిగిన పారా బ్యాడ్మింటన్ క్రీడల్లో నెల్లూరు జిల్లా క్రీడాకారులు తమ సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ క్రీడల్లో అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని నెల్లూరు జిల్లాని మొదటి స్థానంలో నిలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ క్రీడల్లో నెల్లూరు జిల్లాని ఉత్తమ జిల్లాగా ప్రకటించి,నెల్లూరు జిల్లా పారా క్రీడల కమిటీ అధ్యక్షులు టి.సి. మాలాద్రి, కార్యదర్శి కటారి. యాదగిరి స్వర్ణ పథకంతో అభినందించారు. నెల్లూరు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ వారు కతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-సీతారామపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమైనదని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 9 సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామ వాలంటీర్లు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు అందరూ ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందించడంలో స్థానిక నాయకులను సమన్వయం చేసుకోవాలన్నారు. .కార్యక్రమంలో మేకపాటి అభినవ్ రెడ్డి, గాజుల తాజుద్దీన్, చింతం రెడ్డి సుబ్బారెడ్డి,రామిశెట్టి తిరుపతయ్య, సర్పంచ్ దుర్గయ్య యాదవ్, మాబయ్య, ఐకెపి ఏసి శేషారెడ్డి, ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, తహశీల్దార్ షాజీయా బేగం, పాల్గొన్నారు.



మాట్లాడతుఉన్న రాజగోపాల్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం అందచేస్తున్న ప్రతి సంక్షేమ పథకం వారి ఇంటి వద్దకే చేరుతుందని, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం చేజర్ల మండలం, ఏటూరు సచివాలయం పరిధిలోని గాలిపాళెం, నూతక్కవారికండ్రిగ, పడమటికండ్రిగలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నూతక్కవారికండ్రిక గ్రామంలో జగనన్న కాలనీ స్థలాలను పరిశీలించి లబ్దిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు పేర్ల పార్థసారథి, సర్పంచులు తెల్ల వజ్రమ్మ, శేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోనుగుంట రాంబాబు, వీర రాఘవరెడ్డి, బాలగంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి కావలి రూరల్: రుద్రకోట గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో,నెల్లూరు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్ఫలితాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అసిస్టెంట్ ఎన్ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్, కష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ విద్యార్థులు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.ఇప్పటికైనా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సమాజానికి మేలు చేసే పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, సైక్రియాటిక్ డాక్టర్ అఖిలేష్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, కావలి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె శ్రీనివాసరావు, సుమన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) 67వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ పాత గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో గురువారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ. వెంకటసుబ్బయ్య నేతత్వంలో రక్తదాన శిబిరాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సిహెచ్ మస్తాన్ రెడ్డి ,పి ఖాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 45 మంది రక్తదానం చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ అస్మా , ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు రేవూరు రమణారెడ్డి, సిహెచ్ ఏవి సుబ్బా రావు, బి. వెంకటేశ్వర్లు, వేము శ్రీనివాసులు, ఎండి రహమత్‌ఆలీ, ఆత్మకూరు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎండి సాదిక్ హుస్సేన్, ఎస్ ఆర్ జె డిగ్రీ కళాశాల పిడి సిరిమావిళ్ల వెంకటేశ్వర్లు, వాగాల శ్రీహరి , సిద్ధం పెంచల నరసయ్య., చంద్రా వెంకటసుబ్బ నాయుడు, ఆత్మకూరు నాగయ్య, తది తరులున్నారు.

ప్రజాశక్తి-కావలి: ప్రముఖ రంగస్థల కళాకారుడు, బి.జె.పి.దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్వేరోస్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధికార ప్రతినిధి దారా శ్రీని వాసులు తన పెండ్లిరోజు సందర్భంగా గురువారం కుటుంబ సభ్యులతో కలసి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. దారా శ్రీనివాసులు భార్య లక్ష్మి, కుమార్తె కవిత, మేనల్లుడు బొల్లా సారధి బాబు తదితరులు రక్తదానంచేశారు. దారాశ్రీనివాసులు దంపతులను రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పాల్గొన్నారు.

లింగం గుంటలో 'పొలంబడి'

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని లింగంగుంట రైతుభరోసా కేంద్రం పరిధిలో ఆత్మకూరు సహాయ వ్యవ సాయ సంచాలకులు దేవసేనమ్మ ఆధ్వర్యం లో డాక్టర్ వైఎస్‌ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు గట్లపై గడ్డి లేకుండా చూసుకోవాలన్నారు. అదే విధంగా సస్యరక్షణను అనుసరించి ఈ సీజన్లో వరి సాగుచేసే రైతులు పంటను ఆశించే పురుగులను గుర్తించామన్నారు. మందులను పిచికారీ చేయాలనీ, అధిక ఖర్చులు పెట్ట కుండా, అవసరమైన మందులు మాత్రమే వాడి రైతులు సాగు ఖర్చులు తగ్గించు కోవాలని సూచించారు., కార్యక్ర మంలో మండల వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర, పొలం బడి రైతులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు

అర్బన్: పట్టణంలోని సోమశిల సెంటర్‌లో గురువారం ఆత్మకూరు సిఐ వేణు వాహనాల తనిఖీ చేపట్టారు. పలు వాహనాలను హ్యాపీ సరైన పత్రాలు ఉన్నాయా లేవా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా వాహనాలు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. పలు వాహనదారులకు లైసెన్స్ లో లేకపోవడం హెల్మెట్ ధరించకపోవడం సరైన వాహనాలు పత్రాలు లేని వాహనా లకు జరిమానాల విధించి కేసు బుక్ చేసినట్లు తెలిపారు. జరుగుతున్నాయని తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

హెచ్‌ఎంలతో సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి: పని సర్దుబాటుపై ఉదయగిరి, సీతారాంపురం మండలాల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక కార్యాలయంలో రెండు మండలాల జిల్లా ఉన్నత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు పని సర్దుబాటు వర్క్ అడ్జస్ట్మెంట్ పై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య క్యాడర్ స్ట్రెంత్ ఆధారంగా అదనంగా పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నచోట వారిని పని సర్దుబాటు కింద జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఉత్తర్వుల మేరకు అవసరం ఉన్న పాఠశాలలో నియమించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి, సీతారాంపురం మండలాల జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం పరిధిలో గల తాళ్లూరు గ్రామ సచివాలయం గురువారం ఎంపీడీఓ వెంకట సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఎటువంటి సమాచారం లేకుండా పంచాయతీ కార్యదర్శి గైర్హాజరు పట్ల తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేసి మెమో జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎవరైనా ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైతే అటువంటి పంచాయతీ కార్యదర్శులపై సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా సచివా లయ సిబ్బంది పనిపై బయటకు వెళ్లినప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు పరిచి బయటకు వెళ్లాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ గురించి ఎఎన్ఎం కి పలు సూచనలు జారీ చేశామ న్నారు. త్వరితిగతన ఈ కేవైసీ పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపామన్నారు. కార్యక్రమ ంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్

ప్రజాశక్తి-జలదంకి: పంచాయతీ పరిధిలోని వార్డు నెంబర్ 296లో మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి బిఎల్ఏ దయాకర్, బి ఎల్ఓ నారాయణతో కలసి గురు వారం ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జ్ మాదిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-జలదంకి: ఈనెల 19న జరిగే ఎన్నికలలో అభ్యర్థులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలిగిరి సిఐ ఫిరోజ్ హెచ్చరించారు. మండలంలోని ఎల్.ఆర్ అగ్రహారం సర్పంచ్ ఎన్నికకు సంబం ధించి పోలింగ్ కేంద్రాలను, వేములపాడు వార్డు పోలింగ్ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ విలేకరులతో మాట్లాడుతూ కొండాపురం, వేములపాడు పంచాయతీలలో ఒక్కొక్క వార్డుకు, లింగరాజు అగ్రహారం సర్పంచ్ పదవికి బై ఎలక్షన్లు ఈనెల 19న జరుగుతా యన్నారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: అంగన్‌వాడీ సిబ్బందికి ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని పచ్చవ లావణ్య గురువారం చీరలు పంపిణీ చేశారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ప్రాజక్టు పరిధిలోని దుత్తలూరు మండలాల్లో పనిచేసే అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరఫరా అయ్యే డ్రెస్ కోడ్ చీరలను సిడిపిఒ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో సమయపాలన పాటించి రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ నూతనంగా ఇచ్చిన చీరలు మాత్రమే ధరించాలని అంగన్వాడీ కార్యకర్తలకు హెల్పర్లకు పలు సూచనలు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అన్వేష్ 32 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు అంగన్‌వాడీ సెంటర్ విద్యార్థులు కావడం గమనార్హం. గతంలో ఎత్తు, బరువు, తక్కువగా ఉన్న పిల్లలను గమనించి పలుసార్లు వైద్య శిబిరాన్ని నిర్వహించామని ప్రస్తుతం వీరందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వరికుంటపాడు వైద్య అధికారిని ఆయేషా, వైద్య ఆరోగ్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.